377) భైరవి

ప|| అరుదు నీచెరితము హరి నే నిదియే తలచుకొని | శరణంటి గావుమిదియ విన్నపము సరిలేరు నీకు ||

చ|| పరగ నీయకారబంధుత్వ మహల్యయందు గంటిమి- | రయందు నార్తరక్షత్వము మెరయగ గంటిమి |
అరసి ద్రౌపదియందు నాపదుద్ధారకత్వము గంటిమి | శరణంటె గాచుట ధర విభీషణునందు గంటిమి ||

చ|| మును భక్తవత్సలత్వము నీకు శబరియందు గంటిమి | అనాథనాథుడవు నీవగుట సుగ్రీవునందు గంటిమి |
పెనగి నిరుహేతకప్రేమ పరీక్షితునందు గంటిమి | నిను గింకరాధీనుడని ప్రహ్లాదునియందు గంటిమి ||

చ|| గోవర్ధనమందు సర్వజీవదయాపరత్వము గంటిమి | భావించి సాందీపునందు ప్రతిజ్ఞాపాలకత్వము గంటిమి |

********************************************************************************************



********************************************************************************************

దేవ శ్రీవేంకటేశ్వర నీవు ద్రిష్టవరదుడవగుట | తాపైననీకోనేటిదండ నొసగేయందే కంటిమి ||